సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్: సీజనల్ వ్యాధులపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు. మంగళవారం చిన్నమండ్యం మండలంలోని చాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫీల్డ్ సిబ్బంది సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ, మెదడు వాపు, టైఫాయిడ్, అతిసారా వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు రిపోర్టులను పరిశీలించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చేయాలని నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని దీనిపై గ్రామాలలో, పట్టణాలలో ఆరోగ్య సిబ్బంది పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించే విధంగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ రియాజ్ బేగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పొర్లు దండాలతో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పొర్లుదండాలు పెడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక పురపాలిక కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ విధులను వదిలి వారం రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం బేఖాతర్ చేస్తూ ప్రభుత్వం కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, రక్షణ పరికరాలు అందజేయాలని, రిటైర్డ్, మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.వి.రమణ, కోశాధికారి లక్ష్మీదేవి, సిహెచ్.ఓబయ్య, ప్రసాద్, ఎం.రమణ, వరలక్ష్మమ్మ, ఏడుకొండలు, కోదండమ్ పాల్గొన్నారు.

రాజంపేట : పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉండి కార్మికులకు మోసం చేయడాన్ని ప్రజలు సహించరన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ, ఖదీర్, రాజశేఖర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు రామకృష్ణ, రాజు, గోపాల్, అరవిందు, శ్రీరాములు, రామచంద్ర, చిన్నరెడ్డప్ప, కృష్ణప్ప, లక్ష్మీదేవి, శంకరమ్మ, మంజుల, లక్ష్మమ్మ, తులసమ్మ పాల్గొన్నారు.

పంగనామాలతో వినూత్న నిరసన

మదనపల్లె అర్బన్ : ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మోసం చేయడానికి నిరసిస్తూ సిఐటిసి ఆధ్వర్యంలో పంగనామాలు పెట్టుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. జిఒ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, షరతులు లేకుండా మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరు నెలలు వేతనం బకాయి ఉన్న డైలీవేజ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జిఒ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులు పోరాడుతున్న సందర్భంలో ప్రస్తుత పాలక పార్టీలైన తెలుగుదేశం, జనసేన, మున్సిపల్ కార్మికులకు సంఘీభావం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో

మదనపల్లె : పంగనామాలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

జీతాల పెంపులో తారతమ్యం తగదు

రాయచోటి అర్బన్ : జీతాల పెంపుతో పాటు కార్మికుల ఇతర డిమాండ్లను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, మున్సిపల్ కార్మిక సంఘం నేతలు నేతలు శంకరయ్య, అక్బర్‌బాష, రెడ్డిప్రసాద్, బి.వి.రమణ, చెన్నయ్య, రాంబాబులు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజినీరింగ్ కార్మికుల జీతాల పెంపు అంశంలో కార్మికుల నడుమ తారతమ్యాలు చూపడం దారుణమన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు ఎక్కువ మొత్తంలో కాకుండా తక్కువ మొత్తంలో వేతనాలను కేటాయించడం తగదన్నారు. పెంచిన జీతాలను కూడా ఎప్పటి నుండి కార్మికులకు అందచేస్తారనే అంశంపై స్పష్టత లేదన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలన్నింటికి పరిష్కారం చూపాలంటూ వారు డిమాండ్ చేశారు.

సమ్మె తాత్కాలిక వాయిదా : రాష్ట్ర నేతల పిలుపు మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనియన్ నేతలు చెప్పారు. ఆగస్టు 4వ తేదీలోపు ప్రభుత్వం మిగిలిన డిమాండ్‌లను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీ నుండి తిరిగి సమ్మెను కొనసాగిస్తామంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట : నగర పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె సమ్మె ఆరోవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్బవరం రామాంజులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణ నగర పంచాయతీ కార్మికులకు సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వి.శివకుమార్, కార్మికులు పాల్గొన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-మదనపల్లె

రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూమి రీసర్వేపై అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌తో కలిసి కలెక్టర్ మదనపల్లె తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు రూములను పరిశీలించారు. తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, ఆర్ఐ బాలస్వామిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా, మండలంలో నిర్వహించిన రీ సర్వే, రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అందిన అర్జీల పరిష్కార ప్రగతిపై తహశీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఒలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎడి సర్వేయర్ భరత్ కుమార్, తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, ఆర్ఐ బాలసు బ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, విఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

రికార్డు రూములను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

వి.ఎస్. మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

మదనపల్లె : అచ్యుతానందన్‌కు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ మరణం దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వి.ఎస్.అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీతో ఎనిమిదన్నర దశాబ్దాల అనుబంధం కలిగిన అచ్యుతానందన్ కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ స్థిరత్వానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ప్రజావక్తగా, ప్రజలతో నేరుగా సంభాషించే కళలో ప్రావిణ్యం సంపాదించారని, కఠినమైన జీవనశైలి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన విఎస్ కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. వి.ఎస్.అచ్యుతానందన్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నివాళన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, నరసింహ, రాజు సిఐటియు నాయకులు రాము, నారాయణ, రాజశేఖర్, రామకృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు జయబాబు, అఖీఫ్, రాజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్, అరవిందు, శంకరమ్మ, తులసమ్మ, రమణమ్మ పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ మరణం దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్బవరం రామాంజులు పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని సిపిఎం కార్యాలయ ఆవరణలో అచ్యుతానందన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివ, హరి , వెంకటేష్, గోపాల్ గంగులయ్య, రామాంజులు, బాబు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం : డిఆర్ఒ

ప్రజాశక్తి-రాయచోటి

మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య, విద్య శాఖల పాత్ర కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎఎస్‌పి వెంకటాద్రితో కలిసి రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి చీడపురుగువంటివని వీటిని వాడకాన్ని సమూలంగా నివారిస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వైద్య, విద్య తదితర శాఖల సమన్వయంతోనే మాదకద్రవ్యాలను నిర్మూలించవచ్చన్నారు. కఠిన చర్యలు లేకుంటే దీనిని అరికట్టడం సాధ్యం కాదని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధకానికి వైద్య శాఖ చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసి చూపించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వాడకానికి వ్యసనపరులైన వారు ముందుగా వైద్యుల దగ్గరికి వస్తారని, అటువంటి వారి సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో వాడుతున్న మాదకద్రవ్యాలు ఏవి, అవి ఎక్కడ అమ్ముతున్నారో జిల్లా వ్యాప్తంగా తనిఖీ నిర్వహించి తెలుసు కోవాలని జిల్లా డ్రగ్స్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ తదితర కళాశాలలో తప్పనిసరిగా మాదకద్రవ్యాల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరును ప్రతి నెల పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎఎస్‌పి వెంకటాద్రి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల చుట్టూ 100 మీటర్ల దూరం వరకు సిగరెట్లు గంజాయి వంటి మాదకద్రవ్యాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఈగల్ క్లబ్స్ ఏర్పాటు ద్వారా డ్రగ్స్ నియంత్రణకు చాలా చర్యలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమ వుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం రవాణా తదితర అంశాలపై సమాచారం ఇచ్చేందుకు 14500, 7382296118 టోల్‌ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబర్లకు సమాచారం ఇచ్చిన వారి వివరాలను ఎవరికి చెప్పమని, నిర్భయంగా మాదకద్రవ్యాల వాడకం రవాణా తదితర అంశాలపై సమాచారాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ పోలీస్ శాఖ, ఈగల్ వ్యవస్థలతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాలు అమ్ముతున్న ప్రదేశాలలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ మధుసూదన్‌రావు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : పీడీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి జి.ఉమాదేవి తెలిపారు. సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాలికల సంరక్షణపై పంచాయతీ కార్యదర్శులు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, బాలల సంక్షేమ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఒలకు బాలల చట్టాల పైన ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యాన్ని నేరమని, బాలల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికల అక్షరాస్యత శాతాన్ని మరింతగా పెంచాలని, బాలికల నిష్పత్తి పెరగాలని తెలిపారు. అనాధ బాలలు, పాక్షిత అనాథలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలు, భిక్షాటనకు గురవుతున్న బాలలు, బాల్యవివాహాలకు గురవుతున్న బాలలు మొదలైన సంరక్షణ అవసరమైన బాలలను గుర్తించి వారిని సంరక్షించడంలో బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులు, జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015, ఫోక్సో యాక్ట్ 2012, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 మొదలైన చట్టాల పైన అవగాహన కల్పించారు. బాలలకు గ్రామస్థాయి నుంచి ఒక రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయుటకు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ఈ మహిళా కమిటీ సమావేశాలకు మహిళా సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారం సమావేశాలు ఏర్పాటు చేసి బాలల సమస్యలు గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిడిపిఒలు సునంద, సరళ, నిర్మల జ్యోతి, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ పీడీ ఉమాదేవి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జిల్లా ప్లీనరీని జయప్రదం చేయండి

- కరపత్రాల ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

రాజంపేటలో ఆగస్టు 3, 4వ తేదీలలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహమ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జాతి ఉద్యమస్ఫూర్తి అమరవీరుల వారసత్వంతో భారతదేశంపై అధ్యయనం, పోరాటం నినాదంతో కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో 1970లో ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య, సోషలిజం లక్ష్యంగా అలుపెరగని పోరాట ప్రయాణంలో 55 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. దేశంలోనే 50 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడి, అందరికీ విద్య-ఉపాధి అందాలని కోరుతోందన్నారు. భవిష్యత్తు ఉద్యమ కార్యా చరణకై ఆగస్టు 3, 4న ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశాలకు జిల్లా నలుమూల నుండి 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆఫ్రిద్, జిల్లా కమిటీ సభ్యులు జయబాబు, అరుణ్ తేజ, శివకుమార్ నాయక్, శివకుమార్, కార్తీక్ నాయక్, శశీ కుమార్ నాయక్, వేణు, హేమంత్ పాల్గొన్నారు.

'పెద్దిరెడ్డి'ని కలిసిన నిస్సార్ అహమ్మద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మంగళవారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అరెస్టు నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. మాజీ మంత్రి నుండి భవిష్యత్ కార్యాచరణపై పలు సలహాలు, సూచనలు తీసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపిఎస్ఆర్‌టిసి మాజీ రాష్ట్ర చైర్మన్ కమలాపురం మల్లికార్జునరెడ్డి, కల్యాణదుర్గం, హిందూపురం ఇన్‌ఛార్జులు ఉమామహేశ్వర్ నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, మాజీ సైనికుడు మల్లికార్జునరెడ్డి, ఖిజర్‌ఖాన్, మహేష్ పాల్గొన్నారు.

వంతెనను వెంటనే పూర్తి చేయాలి

- డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి-పింఛా రోడ్డు సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం శిబ్యాల బ్రిడ్జి వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నుండి సుండుపల్లి, పింఛా, రాయవరం వంటి ప్రాంతాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ బ్రిడ్జి ద్వారా ప్రయాణం సాగిస్తున్నారని తెలిపారు. బ్రిడ్జి శిథిలావస్థ కారణంగా వాహనాలు ప్రయాణించే వారు తమ ప్రాణాలను అరచేతులో పెట్టుకొని ప్రయాణిస్తున్నారని వెంటనే ప్రభుత్వం ఇప్పటికైనా ఈ బ్రిడ్జి పైన దృష్టి పెట్టి బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి రాబోయే రోజుల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. రవాణా శాఖ మంత్రిగా ఉన్న మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి నియోజకవర్గం దయనీయ స్థితిలో ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రి ప్రభుత్వం యంత్రాంగం మేలుకొని ఎలాగ దాన్ని త్వరగా పూర్తి చేయాలిని అయన కోరారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్,జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ రాయచోటి చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్, వీరబల్లి మండల అధ్యక్షులు రెడ్డయ్య రాజు, సల్మాన్, దర్బార్ బాషా, మస్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన జిల్లా ఉద్యాన శాఖాధికారి

ప్రజాశక్తి-మదనపల్లె

మండల పరిధిలోని వివిధ కూరగాయల నర్సరీలను జిల్లా ఉద్యాన అధికారిని సుభాషిణి మంగళవారం తనిఖీ చేసి నర్సరీ చట్టంలోని పలు అంశాలను నర్సరీ యజమానులకి వివరించారు. నర్సరీ స్థాపించిన ఆరు నెలల లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. నర్సరీ లైసెన్స్‌లకు మూడు సంవత్సరాల కాలపరిమితి అయిపోయినవారు కూడా తిరిగి లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నర్సరీలో యజమాని విత్తన కొనుగోలు రిజిస్టర్, మొక్కల సరఫరా రిజిస్టరు, సస్యరక్షణ చర్యల రిజిస్టర్, తప్పనిసరిగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతి రైతుకు తప్పనిసరిగా మొక్కలు కొనుగోలు బిల్లు ఇవ్వవలెనని ఆదేశించారు. అనుమతి లేని కొత్త వెరైటీలను నర్సరీలో వేయరాదాని సూచించారు. జి-15 అనే బొప్పాయి రకాన్ని వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీ చట్టంలోని అంశాలను పాటించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నర్సరీ యజమానులు వారి యొక్క 1బి లేదా లీజ్ అగ్రిమెంట్, ఆధార్, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ముందు జారీ చేసిన లైసెన్స్ కాపీతో పాటు రూ.వెయ్యి చలానా చెల్లించి ఉద్యాన అధికారి మదనపల్లి వారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మదనపల్లి ఉద్యాన అధికారి ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, కొత్తపల్లి వ్యవసాయ సహకుడు పృథ్వి నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

చక్రాలమడుగులో గంబూషియా చేపలు విడుదల

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పురపాలక పరిధిలోని చక్రాలమడుగులో నిల్వ ఉన్న నీటిలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాలతో డాక్టర్ వికాస్, లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో మంగళవారం గంబూషియా చేపలను విడుదల చేశారు. ఇవి డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను కలుగజేసే దోమలు, లార్వాలను చంపుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఎస్.ఎస్.దాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌బాషా, హెల్త్ సూపర్‌వైజర్ శివకుమార్ రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక దృక్పథం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థి దశ నుంచే సామాజిక దృక్పథం అలవర్చుకోవాలని హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వి.వి.రమణ విద్యార్థులకు సూచించారు. మంగళవారం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఆరోగ్యంతో పాటు సామాజిక జీవన విధానాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని తెలిపారు. సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ పెనుభూతాన్ని సమూలంగా నియంత్రించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమణ రాజు, హెల్పింగ్ హాండ్స్ కార్యదర్శి సుబ్బారావు, హెల్పింగ్ హాండ్స్ లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు కావ్య, హర్షవర్ధన్, లలిత్ కాంత్, దీపక్ పాల్గొన్నారు.

ఘనంగా బరోడా బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బరోడా బ్యాంకు 118వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మహతి కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు ఫార్మసిటికల్స్ పై సంపూర్ణ అవగాహనను పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు బ్యాంకు అఫ్ బరోడా వారి సహకారంతో నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని పేర్కొన్నారు బరోడా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర పర్యవేక్షణలో వ్యాసరచన పోటీల్లో పది మంది విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తాము ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ వంతు పాత్రను పోషిస్తున్నామని చెప్పారు. ఇందులో విద్యార్థులను భాగస్వాములు చేసి ప్రోత్సహించడమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ శ్రీవాణి, కోటిరెడ్డి, కళాశాల సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిటిఎం శివప్రసాద్

బుద్ధుడి తల నరికితే సిఎం స్పందించరా?

- బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అమరావతి బౌద్ధ నేపథ్యాన్ని వల్లెవేస్తూ, బౌద్ధ దేశాల సాయం కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుద్ధుడి విగ్రహం తలనరికి, ధ్వంసం చేసి 20 రోజులు దాటుతున్నా స్పందించరా..? బుద్ధుడి పేరుతో సాయం కావాలి కానీ, బుద్ధుడి రక్షణ పట్టదా..? కేసు దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేయడం చేతకాక, నిరసన తెలిపిన బౌద్ధాభిమానులపై తప్పుడు కేసులు పెట్టించి, వేధింపులకు గురిచేస్తున్న అన్నమయ్య జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడుపై చర్యలు లేవా..? అంటూ భారతీయ అంబేద్కర్ సేన (బాస్) కేంద్ర కమిటీ తీవ్రంగా ప్రశ్నించింది. మంగళవారం బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్ నివాసంలో ఆసంస్థ ముఖ్య ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. బాస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉలగనాధన్ గణపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మదనపల్లె రూరల్ మండలంలోని బుద్ధునికొండపై బుద్ధుడి విగ్రహం తలను తొలగించి, ధ్వంసం చేసిన అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్చించారు. నిందితులను గుర్తించి, అరెస్టు చేయడంలో పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరం చేసినోళ్లను వొదిలేసి, న్యాయం కోరుతున్న బాస్ ప్రతినిధులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడంపై అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బౌద్ధుల నిరసన కొనసాగుతున్నా స్పందించని రాష్ట్ర ప్రభుత్వానికి బౌద్ధుల తడాకా చూపించడానికి, చలో మదనపల్లె పేరిట 'ధమ్మ నిరసన' చేపట్టనున్నట్లు తెలిపారు. బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేయడంపై కొనసాగుతున్న నిరసనకు నాయకత్వం వహిస్తున్న శివప్రసాద్ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎస్‌పిపై కేసు నమోదుకు డిమాండ్ చేస్తూ, 26 జిల్లాల్లో బుద్ధ-అంబేద్కర్-వామపక్ష-ప్రజా సంఘాలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో బాస్ అధినేత శివప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యుడు కె.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షుడు ఉలగనాధన్ గణపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, రాష్ట్ర కోశాధికారి నీరుగట్టి రమణ, రాష్ట్ర కార్యదర్శులు టి.ఎ. పీర్ బాషా, బాలకృష్ణ, విజయ్ కుమార్‌లతోపాటు అన్నమయ్య జిల్లా నాయకులు చాట్ల బయన్న, రవిశంకర్, రెడ్డెప్ప, విసికె పార్టీ పట్టణాధ్యక్షుడు రెడ్డిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరేవులలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న డిపిఒ రాధమ్మ

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి : డిపిఒ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పారిశుధ్యంపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ పేర్కొన్నారు. మండలంలోని మద్దిరేవుల గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ మంగళవారం ఉదయం చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని ఈడిగపల్లె, అప్పలరాజుపల్లె, జీఎంఆర్ కాలనీలో గ్రీన్ అంబాసిడర్లు ద్వారా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్లు వాహనంతో చెత్త సేకరణ వస్తున్నారా అని ప్రజలను అడిగారు. పంచాయతీలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, త్రాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నాదా లేదా అని గ్రామస్తులను ఆమె అడిగారు. వర్షాకాలం కావడం వల్ల బ్లీచింగ్ పౌడర్ గుంతలలో, చేతిపంపులు దగ్గర, బోరింగ్ కుళాయిల దగ్గర చల్లాలని సిబ్బందికి సూచించారు. చెత్త సేకరణలో భాగంగా ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్న వాహనాన్ని ఆమె పరిశీలించారు. గతంలో పాత మూడు చక్రాలకు ఉన్న చెత్త సేకరణ ట్రాలీని టివిఎస్ ద్విచక్ర వాహనంతో అనుసంధానించి అతి తక్కువ ఖర్చుతో చెత్త సేకరణ వాహనం రూపొందించినట్టు పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి వివరించారు. మండలంలోని మద్దిరేవుల గ్రామ పంచాయతీ ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని వారికి సూచించారు. తహశీల్దార్, ఎంపిడిఒ పర్యవేక్షణలో చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, సిరిబాబు, గ్రీన్ అంబాసిడర్లు నాగేశ్వర, చంద్రయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.6.06 లక్షలు

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామి హుండీ మంగళవారం లెక్కించగా రూ.6,06,780లు వచ్చినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండీని 40 రోజులకు సంబంధించి లెక్కించడం జరిగిందని అన్నారు. వచ్చిన మొత్తాన్ని ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య విజిలెన్స్ అధికారి జనార్ధన, భక్తులు పాల్గొన్నారు.

రమేష్‌కుమార్‌రెడ్డిని పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాం : వైసిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కలిసికట్టుగా, ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైసిపి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, జడ్‌పి మాజీ చైర్మన్, సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. మంగళవారం రమేష్‌కుమార్‌రెడ్డిని పరామర్శించి అక్రమ కేసులపై ధైర్యంగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోందని , ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడడానికి ఎన్ని కేసులైన పెట్టించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన మరిచి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ప్రజల అన్ని గమనిస్తూనే ఉన్నారని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, పంచాయితీ రాజ్ వింగ్ స్టేట్ సెక్రటరీ గాలివిటీ వీరనాగిరెడ్డి, మాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పతాక దినోత్సవం

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని తలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత జాతీయ పతాక దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ భారత జాతీయ పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 22న జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. 1947లో స్వాతంత్రం భారతదేశానికి జాతీయ జెండాగా మన రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య రూపొందించారని అన్నారు. భారత త్రివర్ణ పతాకాన్ని రాజ్యాంగ సభ అధికారకంగా సేకరించిన రోజునే జాతీయ పతాక దినోత్సవంగా జరుపుకోవడమని అన్నారు. జాతీయ జెండా ఐక్యతను గర్వం, త్యాగానికి ప్రతీకగా జాతీయ పతాక జెండా నిలుస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మహారాజశ్రీ లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

O.S.No. 118/2024

1. జల్లా సుజాత భర్త ప్రశాంత్, వయస్సు 26, బాలాజీ పేట, తలపుల టౌన్ మరియు మండలం, శ్రీ సత్యా సాయి జిల్లా.
2. కొండుకూరి సుమలత భర్త విశ్వనాథ, వయస్సు 30, దిగువ మూల, తూముకుంట గ్రామం, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.
3. నల్లమేకల సుహాసిని తండ్రి వెంకట రమణ, వయస్సు 20, బాలాజీ పేట, తలపుల టౌన్ మరియు మండలం, శ్రీ సత్యా సాయి జిల్లా.

Vs

1. నల్లమేకల శివమ్మ భర్త లక్ష్మీనారాయణ, వయస్సు 40, సంవత్సరాలు **(D3)**
2. నల్లమేకల నాగవేణి తండ్రి లేట్ లక్ష్మీనారాయణ, వయస్సు 25, సంవత్సరాలు **(D4)**

పై ఇద్దరిది పుటకారవాండ్ల పల్లి, B.ఎర్రగుడి గ్రామం, లక్కిరెడ్డిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.

సమను

పై నెంబర్ గల దావాలో వాదులు, ప్రతివాదులు అయిన మీ మీద సివిల్ దావా దాఖలు చేసియున్నారు. ప్రతివాదులు అయిన మీకు ఏమైనా అక్షేపనులు ఉన్న యెడల 01.08.2025వ తేదిన ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టులో ఖుద్దునిగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క అక్షేపనులు తెలుపుకోవలయును. లేనంతట మీ పరోక్షంగా తిర్మనించబడును అని ఇందు మూలముగా ఖండితముగా తెలపడమైనది.

ఎమ్.ఎల్.రామచంద్ర రెడ్డి,
బి.కాం., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, లక్కిరెడ్డిపల్లి.
అన్నమయ్య జిల్లా. సెల్ : 9849867029.

ఆరుతడి పంటలతో రైతులకు లాభదాయకం : డిఎఒ

కలకడ :రైతులకు సూచనలు ఇస్తున్న డిఎఒ

ప్రజాశక్తి- కలకడ

ఆరుతడి పంటలతో రైతులకు లాభదాయంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నడిమిచర్ల, కదిరాయచెరువు పంచాయతీలలో రైతులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ తమ పొలాల్లో ఆరుతడి పంటలైన కంది, ఆముదము, ఉలవలు వంటి పంటలు వేయడం వల్ల వాటికి అన్నిటి శాతం తక్కువగా ఉండి వీలైనంత తొందరలో పంటలు చేతికి వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు కంది పంటను సాగు చేయుటకు మక్కువ చూపి స్థానిక ఆర్‌బికెలను సందర్శించి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఎకరా పొలంలో నాలుగు కిలోల కంది వేస్తే రైతు ఆశించిన పంట చేతికి అందుతుందని అన్నారు. రైతులకు యోగ్యకరంగా ఉండేందుకు ప్రభుత్వం డ్రోన్లను 80శాతం రాయితీతో సరఫరా చేస్తున్నందువల్ల ఐదుగురు రైతులు కలిసి డ్రోన్లను పొందేందుకు అవకాశాలున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీప్రసన్న కమలనాథ, అసిస్టెంట్ డైరెక్టర్ మజీద్ అహ్మద్ టెక్నికల్ అసిస్టెంట్ నవ కాంత్ వ్యవసాయ అధికారి ఎంఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని ఎడిఎ ఎస్.మణి అన్నారు. పొలం పిలుస్తోంది మండలంలోని బొజ్జవారిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ స్కీమ్ ప్రవేశపెట్టిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎం ప్రణామ్ స్కీమ్ ద్వారా బయో ఎరువులు,సేంద్రీయ ఎరువులతో కలిపి ఎరువుల సమ తుల్య వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమన్నారు.ఈ పథకం ద్వారా కృత్రిమ,రసాయన ఎరువులను వినియోగాన్ని తగ్గించి సేంద్రియ,జీవన ఎరువులు వాడకాన్ని పెంచడమే ప్రధాన ఉద్దేశ్య మన్నారు.తద్వారా ఆరోగ్యమైన నేలతో పాటు సారం,పోషకాల లభ్యత పెరిగి నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సందీప్, బిటిఎం బాలసుబ్రమణ్యం, సుధీర్, కళ్యాణ్, పి ఆర్‌పి ఉష, రైతులు పాల్గొన్నారు. **పుల్లంపేట:** మండల పరిధిలోని పివిజి పల్లి పంచాయతీలోని కొండంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎఒ శ్రీకర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు కూడా ఇ-పంట నమోదు చేయించుకొని రైతులందరూ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వివో ఏ పద్మ పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** ప్రకృతి వ్యవసాయ పంటలతోనే ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులు అవగాహన కల్పించేందుకు మూడు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. గుండ్లపల్లి పంచాయతీలో పాపిరెడ్డిగారిపల్లిలో ఎంపిడిఒ థామస్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. **నిమ్మనపల్లె:** యాజమాన్య పద్ధతులతో వ్యవసాయం సాగులో అధిక దిగుబడులను సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి మంజుల అన్నారు. అగ్రహారం, సామకోటవారిపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలో ఆదర్శ రైతు రాజా రెడ్డితో వ్యవసాయ సహాయకులతో కలసి రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రైతుల పొలాల వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల సాగు చేసిన వరి, వేరుశనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం సాగులో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని అన్నారు. పంట సాగు విధానం, ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకం, పంట దిగుబడి, మార్కెటింగ్ లో మెలకువలు పై అధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. నీటి ఆధారంగా వేసిన వేరుశనగ పంట ప్రస్తుతం పూత దశలో ఉందన్నారు. వేరుశనగ పంటకు ఈ దశలో జిప్సం ఎకరానికి 250 కిలోలు వాడడం వలన పంటకు బలం చేకూరి వేరుశెనగ గింజలు బలంగా, గట్టిగా దిగుబడి రూపంలో రావడం జరుగుతుందన్నారు. వేరుశనగ సాగులో అంతర పంటగా ఏడుసాళ్లకు ఒక్కసాలు చొప్పున కంది పంటను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మణికంఠ, ఆదర్శ రైతు రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రంజిత్, పోర్డ్ టీమ్ నరసింహులు, పివి.రమణ, సుభాషిణి, సంపూర్ణ. అనిత ఆధ్వర్యంలో 30 మంది రైతులకు కందులు, అలసందలు, అనుములు, కిచెన్ గార్డ్ బెండ, కాకర, ముల్లంగి, మెంతికూర విత్తనాలను అందించినట్లు తెలిపారు. బుధవారం వంద మంది రైతులు అంది స్తామని చెప్పారు.

రైల్వేకోడూరు : రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు

బదిలీపై వెళ్లిన ఎఎన్‌ఎంలకు సన్మానం

ఎఎన్ఎం శివరాములమ్మను సన్మానిస్తున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

ఎఎన్‌ఎంలు బాధ్యతతో తమ విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సానే శేఖర్, మనోజ్ చంద్ర పేర్కొన్నారు. మంగళవారం బదిలీపై వెళ్లిన ఎఎన్ ఎంలను వారు ఘనంగా సన్మానించారు. పుల్లంపేట నుంచి మల్లపు శివరాములమ్మ, ప్రసన్నకుమారి, కళావతి, రమాదేవి, శశికళ, నాగరాణి, సుభాషిని, మాధవి, హరో హరమ్మ వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో నూర్జహాన్, నీలిమ, వరమ్మ, రెడ్డమ్మ, శైలజ, అరుణకుమారి, ఉమాదేవి, విమల, కొత్తగా పుల్లంపేట మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్, మనోజ్ చంద్రలు కొత్తవారిని పరిచయం చేస్తూ బదిలీపై వెళ్లిన వారిని దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు ఎఎన్‌ఎంలు బదిలీ అయిన తర్వాత వారి విలువ తెలుస్తోందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చాలా బాధ్యతగా విధులు నిర్వహించారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకొచ్చారని వారిని కొనియాడారు. ముఖ్యంగా పుల్లంపేట ఎఎన్‌ఎంగా పనిచేసిన మల్లపు శివరాములమ్మ వర్క్ మైండెడ్ అని తమ శక్తికి మించి పని చేసిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేయడం దగ్గర నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్, మగవారికి వేసట్టమి ఆపరేషన్ చేయించడం వరకు చాలా చక్కగా పనిచేసే పలుమార్లు కలెక్టర్ ద్వారా అవార్డు స్వీకరించారని కొనియాడారు. మిగిలిన ఎఎన్‌ఎంలు కూడా అందరూ చాలా బాగా పనిచేసి ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. కార్యక్రమంలో యుడిసిలు సిద్ధిరామయ్య, సుబ్రహ్మణ్యం, శరత్, సుబ్బారెడ్డి, ఎంఎల్ హెచ్‌పి, ఆశా కార్యకర్తలు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధజలోని సానిపాయి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై మదనపల్లి డివిజన్ డిఎల్‌పిఒ నాగరాజు మంగళవారం విచారణ నిర్వహించారు. గతంలో నిధుల దుర్వినిగంపై విచారణ చేసి నివేదికలు అధికారులకు ఇవ్వడం జరిగింది. సిఎంఒ కార్యాలయంలోనూ పంచాయతీరాజ్ కమిషనర్‌కు స్థానిక టిడిపి నాయకులు నేతి రమేష్, నేతి రామ్మోహన్ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు మదనపల్లి డివిజన్ డిఎల్‌పిఒ నాగరాజు, తహశీల్దార్ ఖాజాబీ, ఎంపిడిఒ జవహర్‌బాబు విచారణ అధికారులుగా విచారణ చేపట్టారు. ఫిర్యాదు చేసిన వారి సమక్షంలో రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీ నివేదికలను ఉన్నత అధికారులకు తెలియజేస్తామని వారు అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరసింహారెడ్డి గట్టి చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, పూర్వపు పంచాయతీకార్యదర్శి బాలస్వామి, రాజశేఖర్, చంద్రుడు, రెహమాన్ పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న మదనపల్లి డిఎల్‌పిఒ నాగరాజు

అంటువ్యాధులపై అవగాహన కల్పించాలి

పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై విచారించడం జరిగిందని, అంటువ్యాధులు, జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఇంటి పరిసరాలు, నీటి తొట్టెలు, గుంతలలో దోమ లార్వా వలన వ్యాప్తి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తెలిపారు. నీరు ఎక్కువ కాలం నిలువ ఉంచకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. మురికి కుంటలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వేస్ట్ ఆయిల్ బాల్స్ వేయించి తగు జాగ్రత్తలు పాటించి లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది తరచూ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రి ల్యాబ్, కాన్పునుల గది, రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందితో సమీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్థని,డా.అభిలాష్,డా.శంకర్ ,ప్రభాకర్, ప్రవీణ్, శాంతి, రామకృష్ణ ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు,సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE FIFTH ADDITIONAL DISTRICT JUDGE, RAYACHOTY

A.S. No. 03/2025

Thotti Saheb Peer and other. ...Appellants

Vs

Thotti Sattar (died) and others

...Respondents

NOTICE TO 9TH, 10 AND 12TH RESPONDENTS

9. Thotti Jani Basha s/o late Sattar Saheb, aged 45 years
10. Thotti Hajira d/o late Sattar Saheb, aged 47 years
12. Thotti Sadiq Basha s/o late Sattar Saheb, aged 38 years

All are residing at Devaptla, Sambepalle Mandal, Annamayya District.

So please take notice that the above APPEAL stands posted to 30-07-2025 for your appearance at 10-30 AM before the above said court. If you fail to appear on 30-07-2025 at 10-30 AM either in person or through your pleader, the matter will be heard and decided ex-parte.

//By the Order of the Court//

S. MOHAMMED RAFI, BA., BL.,
Advocate for Appellants
MADANAPALLE.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాయచోటి కోర్టులో

O.S.No. 83/2022

బి. వలిసాహెబ్, S/o బాబా సాహెబ్, R/o.D.No.2-245-D5 కూరవంక, Opp.A.V.నాయుడు కాలనీ, మదనపల్లె, అన్నమయ్య జిల్లా.

...వాది

Vs

D3. కె.కాసింబి, W/o మాబుసాబ్, టెంపుల్ స్ట్రీట్, చాడ సముద్రము, ములకలచెర్వు మండలము, అన్నమయ్య జిల్లా.

...3వ ప్రతివాది

దావా సమను

పై నెంబరు యొక్క దావా వాది ప్రతివాదులపై బాగ పరిష్కారము కొరకు దావా దాఖలు చేసియున్నారు. 3వ ప్రతివాది కె.కాసింబి అయిన మీకు ఏమైన ఆక్షేపణలు వున్న ఎడల 24.07.2025 తేదీన ఉదయం 10.30 గం॥లకు సదరు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//

కె. ఈశ్వరయ్య, M.Com.,B.L.,
టి.వి. రమణ, B.A.,B.L.,
వాది తరపున న్యాయవాదులు,
రాయచోటి.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సిఎం చంద్రబాబుతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని గాంధీ నగర్‌లో కూచి వారిపల్లె ఎంపిటిసి ఖాదర్‌బి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పాలన అందించి 2029 ఎన్నికల్లో మరోసారి టిడిపి జెండా ఎగిరేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పరశురాం నాయుడు, వెంకటేష్ నాయుడు, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

మహిళకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న చమర్తి

అగ్రహారం వద్ద రోడ్డుపై వేసిన ఇసుక, కంకర

రోడ్డుపై ఇలా వేస్తే ఎలా?

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండల పరిధిలోని అగ్రహారం గ్రామం వద్ద రోడ్డుపై ఇసుక, కంకరను తోలటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అగ్రహారం వద్ద ఉన్న జలగంగమ్మ ఆలయం సమీపంలో మురుగునీటి కాలువ నిర్మాణానికి ఓ కాంట్రాక్టర్ ఇటీవల కంకర, ఇసుకను రోడ్డు ప్రక్కన తోలి నిల్వ ఉంచారు. ఆ కాంట్రాక్టర్ ఇంతవరకు పనులు చేపట్టకపోవడంతో, వాహనాల రాకపోకలతో, ఇటీవల కురిసిన వర్షం ధాటికి నిల్వ ఉంచిన కంకర, ఇసుక రోడ్డుపైకి చేరింది. మార్గం గుండా వెళ్లవలసిన రైతులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదమరిస్తే తాము క్రిందపడి గాయాల పాలు అవడం జరుగుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఇసుక దిబ్బలు ఉంచిన కాంట్రాక్టర్ రోడ్డుపైకి వచ్చిన ఇసుక, కంకరను తొలగించి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించే విషయంలో భాగంగా దీనిపై సంబంధించిన అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బాధితులకు సిఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

సిఎం సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-కలికిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసానిచ్చి ఆదు కుంటుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామం నగిరిపల్లిలో వివిధ రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో ప్రయివేట్ ఆస్పత్రులలో చికిత్స పొంది సిఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న బాధితులకు సిఎం సహాయన నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని అన్నారు. నలభై మంది బాధిత కుటుంబ సభ్యులకు రూ.30.46లక్షలు అందించినట్లు తెలిపారు. అనంతరం ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని సబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

క్రైం కార్నర్

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎఎస్‌పి మనోజ్‌హెగ్డే

బంగారు నగలు స్వాధీనం

- ఇద్దరు మహిళలు అరెస్టు : ఎఎస్‌పి

ప్రజాశక్తి-పుల్లంపేట

బంగారు నగదు అపహరించిన కేసులో ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి నుంచి 9తులాలు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్‌పి మనోజ్‌హెగ్డే తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సిఒ కమ్మపల్లి దళితవాడకు చెందిన బొమ్ము ఈశ్వరమ్మ ఈనెల 14వ తేదీన తన ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈశ్వరమ్మకు సమీప బంధువులైన రామసుబ్బమ్మ, రమాదేవిని విచారించి బంగారు నగలు దొంగలించినట్లు గుర్తించి వారి వద్ద నుండి బంగారు నగలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారం రోజుల్లోనే కేసును చేధించిన ఎస్ఐ మహేష్ నాయుడును ఎఎస్‌పిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామాపురం : మండల పరిధిలోని బండపల్లి టోల్ గేట్ వద్ద మంగళవారం ఎద్దుల బండిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బండిలో వెళ్తున్న రైతు కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. బాధిత హసనాపురం పంచాయతీ ఊటుకూరు వాండ్లపల్లి చెందిన నాగిరెడ్డి తన పొలం వద్దకు ఎద్దుల బండిలో బయలుదేరారు బండపల్లి టోల్‌గేట్ వద్దకు రాగానే వెనుక వైపున బైక్ ఢీకొనడంతో బండిలో నుంచి కింద పడ్డ నాగిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. టోల్గేట్ సిబ్బంది రాయచోటి లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ విద్యుత్ ఉద్యోగి మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-పీలేరు

స్థానిక పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం మృతుడి బంధువుల కథనం మేరకు సంఘటనా వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు నియోజకవర్గ పరిధిలోని కెవి పల్లెకు చెందిన ఖాదర్ ఖాన్ (46) పీలేరు విద్యుత్తు శాఖలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం పీలేరు పట్టణం, మల్లెలవారి వీధిలోని లక్ష్మీ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లాడు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం వైద్యుల సలహా మేరకు సోమవారం స్థానిక తిరుపతి రోడ్డులోని శశి ఆర్థో ఆసుపత్రిలో చేరాడు. అక్కడతనికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు మూత్ర పిండాల్లో రాళ్లు ఉన్నట్లు ధ్రువీకరించి, రోగికి లేజర్ చికిత్స అందించారు. చికిత్స అనంతరం బాధితుడికి కడుపు ఉబ్బరంగా ఉందంటూ బంధువులు వైద్యులకు చెప్పారని తెలిసింది. ఆ తర్వాత బాధితుడికి ఏ అనారోగ్య సమస్య తోడైందో తెలియదు. కానీ మంగళవారం మధ్యాహ్నం ఖాదర్ ఖాన్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడంటూ ఆందోళనకు దిగారు. లేజర్ చికిత్స అనంతరం రోగిని ఐసియులో ఉంచడానికి బదులుగా సాధారణ వార్డుకు బదిలీ చేశారని, బాధితుడికి సకాలంలో సరైన వైద్యం అందించి ఉంటే మృతి చెందేవాడు కాదంటూ బంధువులు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి శాంతింపజేశారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ బాధితుడికి లేజర్ చికిత్స అందించి మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించామని, ఓ రోజు పూర్తిగా అతను ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. ఇంతలోనే మృతి చెందడం విచారకరమని, వైద్యం విషయంలో తమ వైపు నుంచి ఎలాంటి నిర్లక్ష్యం లేదని వివరణ ఇచ్చారు.